# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 30.01.2019 (బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXX /08/2019</u> <u>తేది: 25.01.2019</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 29-33 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13-20 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలో **అక్కడక్కడ ఉరుములతో కూడిన వడగళ్ళ వాన కురిసే సూచనలున్నాయి.** పగటి ఉష్ణోగ్రతలు 25-32 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 12-21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- పొల్లాల్లోని మురుగు నీటిని తీసివేయాలి.
- చెఱకులో తుఫాను గాలుల వలన తోటలు పడిపోకుండా ఉండడానికి జడచుట్టే పద్ధతి ద్వారా నిలబెట్టాలి.
- మొక్కజొన్న, జొన్న, కంది, పెసర మరియు మినుము వంటి పంటల కోతలను వాయిదా వేయాలి.
- కోసిన పంటలను నీడలో ప్రాంతాలకి చేర్చాలి.
- వేసవిలో విత్తుకోవలసిన పంటలను వాయిదా వేసుకోవలెను.

**వరి**

- తెలంగాణా జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదైనట్లైతే వరి నారుమడిలో చలి ప్రభావం తగ్గించి నారు ఎదుగుదలకు
  - పాలిథీన్ షీట్లతో నారుమడిని రాత్రిళ్ళు కప్పి ఉదయం వేళల్లో తీసివేయాలి.
  - ప్రతి రోజు సాయంత్రం నారుమడికి నీరు పెట్టాలి మరియు ఉదయం నీటిని తీసివేయాలి.
  - ఎకరా పొలానికి సరిపడే నారుమడికి 2 కిలోల యూరియా పైపాటుగా నారువిత్తిన 10-15 రోజుల్లో చల్లాలి.
- వరిలో నారుమళ్ళలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 200 చ.మీ. నారు మడికి (5 సెంట్లకు) ఒక కిలో చొప్పున నారు పీకడానికి వారం రోజుల ముందు చల్లుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండం తొలుచు పురుగు ఆశించడమైనది. నివారణకు 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 0.4 మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- కందిలో మారుక మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,

  **మారుక మచ్చల పురుగు**

  - 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**

- శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
- శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
- పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

**మొక్కజొన్న**

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - థాయోడికార్బ్ 1.0 గ్రా. లేదా ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైయెమిథాక్సాన్ 9.5% + లామ్డసైహాలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్‌ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- పైరు మొలిచిన 10 నుండి 15 రోజుల మధ్య మొవ్వు పురుగు ఆశించే అవకాశాలున్నాయి. నివారణకు, క్లోరోపైరిఫాస్ 2.0 మీ.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పైరు 25 నుండి 30 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3G గుళికలను ఎకరాకు 3-4 కిలోల చొప్పున మొవ్వులో వేయాలి.

**ద్రాక్ష**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ద్రాక్షలో మజ్జిగ తెగులు సోకుటకు అనుకూలం. నివారణకు, 1.75 గ్రా. కాపర్ హైడ్రాక్సైడ్ లేదా 2.25 గ్రా. ఫోసిటైల్ లేదా 0.5 మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ లేదా 0.7 మి.లీ. క్రిసోక్షిమ్ మిథైల్ మందును లీటరు నీటికి కలిపి ప్రత్యామ్నాయంగా 5-7 రోజుల వ్యవధిలో కత్తిరింపుల తరువాత 25-55 రోజుల మధ్య పిచికారి చేయాలి.

**మామిడి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మామిడిలో పొలుసు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**నిమ్మజాతి పంటలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు నిమ్మజాతి పంటలలో నల్లి ఆశించుటకు అనుకూలం. నివారణకు, 3.0 మి.లీ. ప్రోపర్‌జైట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**జామ**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జామలో పండు ఈగ ఉధృతి గమనించడమైనది. నివారణకు, ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలను తోటలో అమర్చాలి.

**మిరప**

- మిరపలో తామర పురుగులు మరియు నల్లి ఉధృతి గమనించినట్లయితే నివారణకు, 1.5 గ్రా. డిఫెన్‌థయూరాన్ లేదా 2 మి.లీ. క్లోర్‌ఫెనాపిర్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో గుండుపూత ఈగ ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5 మి.లీ. ట్రైజోఫోస్ లేదా 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో వైరస్ తెగులు ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు, ఈ వైరస్ వ్యాప్తి వాహకాలైన రసంపీల్చే పురుగులను అదుపుచేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మిరపలో కాయకుళ్ళు మరియు బూడిద తెగుళ్ళ వ్యాప్తికి అనుకూలం. నివారణకు,

**కాయకుళ్ళు తెగులు**

  - 3 గ్రా. కాపర్ ఆక్సిక్లోరైడ్ లేదా 2 గ్రా. ప్రొపికొనజోల్ లేదా 3 గ్రా. పైరాక్యూలోస్ట్రోబిన్ + మేటిరామ్ లేదా 0.8 గ్రా. ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్+టెబుకోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**బూడిద తెగులు**

  - 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1 మి.లీ. డైనోకాప్ లేదా 1 మి.లీ అజాక్సి స్ట్రోబిన్ లేదా 0.4 గ్రా. మైక్లోబ్యుటానిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3 గ్రా థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 0.4 గ్రా. ఫ్లుబెండమైడ్ లేదా 0.2 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగాజాతి పంటలైన సొర, కాకర మరియు బీరకాయలలో పండు ఈగ ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు ఎకరానికి 4-5 లింగాకర్షక బుట్టలను (క్యు లూర్) అమర్చాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 2.5 గ్రా. మ్యాంకోజేబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- ఆలస్యంగా నాటిన టమాట పైరులో శనగ పచ్చ పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2 మి.లీ. డైమిథోయేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వేసవి కాలం పంటగా టమాట మరియు వంగ నారుమళ్ళు పోసుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre(ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 30.01.2019 (Till Wednesday morning)**

**BulletinNo.XXX/08/2019** **Dt:25.01.2019**

During last three days dry weather prevailed over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-33$^0$C and 13-20$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, Thunder storm Accompanied with Hail storm very likely to occur at isolated places in all the districts of the State during next two days. The maximum and minimum temperatures are likely to range between 25-32$^0$C and 12-21$^0$C, respectively.

## WEATHER BASED AGRO-ADVISORIES

- Drain out excess water from the fields.
- Postpone harvesting of Maize, Jowar, Redgram, Greengram and Blackgram.
- Shade dry the already harvested crops like Greengram, Blackgram etc., under roof
- Arrange for popping in sugarcane to prevent lodging due to high winds.
- Postpone sowing of summer crops.

### Rice

- Prevailing low temperatures may cause cold injury in rice nurseries. To overcome cold injury and for better nursery growth, adopt the following measures.
  - Cover the nursery beds with polythene sheet during night and remove in the morning.
  - Irrigate the nursery bed every day in the evening and let out the water in the morning.
  - Apply 2 kg urea for 200 m$^2$ nursery area at 10-15 days after sowing.
- Apply Carbofuran 3G @ 1 kg/200 sq.m (5 cents) to rice nurseries one week before pulling nursery.
- Prevailing weather conditions are congenial for the incidence of stem borer in rice. If noticed control it by, spray Cartap Hydrochloride @ 2 g or Chlorantriniliprole @ 0.4 ml per litre of water.

### Redgram

- The incidence of Maruca and Helicoverpa are noticed. To control,

  **Maruca**
  - Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

  **Helicoverpa is noticed, adopt the following measures**
  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae

### Maize

- Incidence of Fall Armyworm (*Spodoptera Frugiperda)* is noticed in Rabi Maize crop. To control,
  - Poison baiting with Thiodicarb (mix 10kg rice bran + 2 kg jiggery + 2-3 liters of water; keep the mixture for 24 hours to ferment and add 100 g Thiodicarb just half an hour

before the application in the field). The bait application should be done into the whorl of the plant.
  - Spray Thiodicarb @ 1.0 g/liter or Emamectin benzoate @ 0.4 g/liter (@80g/acre) or Chlorantriniliprole @ 0.3 ml (@60ml/acre) per liter of water into the whorl of the plant.
- Incidence of shoot borer is noticed in maize. To control, spray Chlorpyriphos @ 2.0 ml or Acephate @ 1.5 g per litre of water at 10-15 days after sowing. If crop is at 25-30 days stage apply Carbofuran 3G granules @ 3-4 kgs per acre in leaf whorls.

**Grapes**
- Prevailing weather conditions are congenial for the incidence of Downy Mildew in grapes. Take-up spraying of Copper Hydroxide @ 1.75 g or Fosetyl @ 2.25 g or Azoxystrobin @ 0.5 ml or Kresoximmethyl @ 0.7 ml per liter of water alternately at 5-7 days interval between 25-55 days after pruning.

**Mango**
- Prevailing weather conditions are congenial for the incidence of Scales in Mango. To control spray Acephate @ 2.5g per liter of water.

**Citrus**
- Prevailing dry weather conditions are congenial for incidence of Mites in Citrus. To control, spray Propargite @ 3.0 ml per liter of water.

**Guava**
- Incidence of fruit fly was noticed in Guava. To control, arrange pheromone traps 4-5 per acre.

**Chillies**
- If incidence of Thrips and Mites are noticed in Chillies. To control, spray Diafenthiuron @ 1.5 g or Chlorfenapyr @ 2 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for incidence of Flower Midge in Chillies. To control, spray Triazophos @ 1.5 ml or Chlorpyriphos @ 2.5 ml per liter of water.
- The prevailing weather conditions are congenial for spread of viral diseases in Chillies. To control, take up sucking pest management.
- The prevailing weather conditions are favorable for flare-up of Fruit Rot and Powdery Mildew diseases in Chillies. To Control,

  **Fruit Rot**
  - Spray Copper-Oxy-Chloride @ 3 g or Propiconazole @ 2 g or Pyraclostrobin + Metiram @ 3 g or Trifloxystrobin + Tebuconazole @ 0.8 g per liter of water.

  **Powdery Mildew**
  - Spray Wettable Sulphur @ 3 g or Dinocap @ 1 ml or Azoxystrobin @ 1 ml or Myclobutanil @ 0.4 g per liter of water.

**Vegetables**
- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Shoot & Fruit Borer in Brinjal. To control, spray Flubendiamide @ 0.4 g or Chlorantriniliprole @ 0.2ml per liter of water two times at weekly interval.

- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Fly in gourds. To control, arrange pheromone traps (Q lure) 4-5 per acre.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Blight disease in Tomato. To control, spray Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml per liter of water twice at 15 days interval.
- Incidence of Helicoverpa in late planted Kharif Tomato was noticed. To control, spray Novaluron @ 1.25 ml per liter of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips in Tomato. Monitor the pest, if noticed control it by spraying Dimethoate @ 2 ml per liter of water.
- Take up sowing of nurseries of summer Tomato and Brinjal.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**